


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18 వ వసంతంలోకి



మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

శనివారం 5 ఏప్రిల్ 2025

# రాజీవ్ యువ వికాసం గోడపత్రిక ఆవిష్కరించిన : మంత్రి దామోదర్ రాజనర్సింహ




సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.....రాజీవ్ యువ వికాసం గోడపత్రికను శుక్రవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డిలో ఆవిష్కరించారు. జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన రాజీవ్ యువ వికాసం గోడపత్రికను మంత్రి ఆవిష్కరించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల నిరుపేద నిరుద్యోగ యువకులకు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని చేపట్టినట్టు తెలిపారు ఈ పథకం కింద రూ. లక్ష వరకు రుణం తీసుకున్న వారికి 90% రాయితీ 2లక్షల రుణం తీసుకున్న వారికి 80% రాయి 2 లక్షల నుండి నాలుగు లక్షల లోపు రుణం తీసుకున్న వారికి ప్రభుత్వం 70% రాయితీ ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు ఈ పథకం కు దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 14 వరకు ప్రభుత్వం అవకాశం కల్పించింది అన్నారు. ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకోవడానికి కుల ఆదాయ ధ్రువపత్రాలతో ఆన్లైన్లో ఈనెల 14 లోపు దరఖాస్తు చేసుకొని ఈ హార్డ్ కాపీలను మున్సిపల్ కార్యాలయాలు ఎంపీడీవో కార్యాలయాలలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రాలలో అందించాలని సూచించారు ఈ పథకంపై విస్తృత స్థాయి అవగాహన కల్పించండి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుందన్నారు . అందులో భాగంగా గోడ పత్రికను ఆవిష్కరించినట్లు మంత్రి తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ అధికారి జగదీష్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ/ గిరిజన సంక్షేమ శాఖ (ఇంచార్జి) అధికారి అఖిలేష్ రెడ్డి, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి రామాచారి, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం,పల్లె దవఖానను ప్రారంభించిన ఎమ్మెల్యే రోహిత్ రావు



మిగతా 8లో

# మోడల్ స్కూల్ సమస్యలన్నీ పూర్తి చేస్తాం : రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్

- సమయ స్ఫూర్తి కలిగి ఉండాలీ
- రైటింగ్ స్కిల్స్ ఉండాలి
- మాట్లాడే నైపుణ్యం కలిగి ఉండాలీ
- విగ్రహాల నుండి స్ఫూర్తిని పొందాలి
- భవిష్యత్ జీవితానికి లక్ష్యాన్ని ఎన్నుకోవాలి
- జాతీయ,అంతర్జాతీయ అంశాలపై విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలీ
- బదిలీలు ప్రమోషన్లు చేపట్టాం
- తల్లి దండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా చదువుకోవాలి





మిగతా 5లో

# కమిషనర్ సమీక్ష సమావేశం

## - అధికారులు, సిబ్బందికి కమిషనర్ సన్మానం



జిన్నారం మేజర్ న్యూస్:రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎర్లీ బర్డ్ పథకంపై మున్సిపల్ కమిషనర్ పి.మధుసూదన్ రెడ్డి అధికారులు సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పథకానికి సంబంధించి విధి విధానాలను వివరించారు. పట్టణ ప్రజలకు ఎర్లీ బర్డ్ పథకంలో ఐదు శాతం రిబేట్ కల్పించడం జరిగిందని వివరించారు. 2025- 26 సంవత్సరానికి ముందస్తు పన్ను చెల్లింపులు చేసిన ప్రతి ఒక్కరికి పథకం వర్తిస్తుందన్నారు. అనంతరం ఆస్తిపన్ను వసూళ్లలో మున్సిపాలిటీలో లక్ష్యాలను అనుకున్న మేరకు చేరుకోవడం జరిగిందని సంతోషం వ్యక్తం చేస్తూ అందుకు కృషి చేసిన అధికారులు సిబ్బందిని కమిషనర్ ఘనంగా సన్మానించారు. 15.98 కోట్లకు గాను 14.8 కోట్ల పన్నులు, దాదాపు 88% శాతం వసూలు చేసామన్నారు. పన్ను వసూళ్లలో రాష్ట్రంలో 12వ స్థానంతో పాటు జిల్లాలో ప్రథమ స్థానంలో నిలవడంపై ఆనందం వ్యక్తం చేశారు. పట్టణ అభివృద్ధికి కృషి చేస్తున్న అధికారులు సిబ్బంది పన్ను చెల్లింపు దారులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్వో నర్సింలు మేనేజర్ మల్లికార్జున స్వామి వార్డు ఆఫీసర్లు బిల్ కలెక్టర్లు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి కడుపు నింపడమే ప్రభుత్వ ధ్యేయం

- రహదారులపై ప్రతి 35-40 కిలో మీటర్ల దూరం లోపు ట్రామ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తాం
- రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాల్లో అంబులెన్స్ ఏర్పాటు చేస్తాం
- బాలికలు నైపుణ్య అభివృద్ధి చెంది,మహిళా సాధికారత సాధించాలి
- నర్సాపూర్ కు, ట్రామా సీ టి,స్కాన్ సెంటర్,ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను త్వరలో ప్రారంభిస్తాం

: వైద్య ఆరోగ్య,కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి దామోదర్ రాజనర్సింహ



మిగతా 5లో

# లక్ష రూపాయల లంచం తీసుకుంటూ ఏఈఈ రవి కిషోర్ ఏసీబీకి దొరికిన కేసు

## - గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో ఎన్వోసీ కోసం డిమాండ్ - ఏసీబీ అధికారుల ఆకస్మిక దాడి



పటాన్చెరు మేజర్ న్యూస్....పటాన్చెరు నీటిపారుదల శాఖలో ఏఈఈగా పనిచేస్తున్న రవి కిషోర్ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్హ్యాండెడ్గా పట్టుబడ్డాడు. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో ఓ నిర్మాణానికి సంబంధించి ఇరిగేషన్ ఎన్వోసీ (నిరభ్యంతర పత్రం) కోసం ప్రయత్నించిన సంతోష్ అనే వ్యక్తి లంచం డిమాండ్ను ఎదుర్కొన్నాడు.ఏఈఈ రవి కిషోర్ ఎన్వోసీ జారీకి రూ. లక్ష డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. ఫిర్యాదు ఆధారంగా రంగంలోకి దిగిన ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ నేతృత్వంలోని బృందం గురువారం మధ్యాహ్నం పటాన్చెరు నీటిపారుదల శాఖ సబ్డివిజన్ కార్యాలయంపై ఆకస్మికంగా దాడి నిర్వహించింది.బాధితుడు సంతోష్ ఇచ్చిన లక్ష రూపాయల నగదును లంచంగా స్వీకరిస్తున్న సమయంలో రవి కిషోర్ను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. లంచం మొత్తం స్వాధీనం చేసుకుని, రవి కిషోర్ను అదుపులోకి తీసుకున్నారు.ఈ దాడి సమయంలో ఇతర అధికారులు కార్యాలయం నుంచి పరారయ్యారని తెలిసింది. ఇంకా మరికొంతమంది అధికారుల ప్రమేయంపై ఏసీబీ అనుమానిస్తూ దర్యాప్తు కొనసాగిస్తోంది. ప్రస్తుతం కార్యాలయం వద్ద ఏసీబీ బృందం విచారణ జరుపుతోంది. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# సెయింట్ ఆంథోనీస్లో అచీవ్మెంట్ అవార్డ్స్ సెర్మనీ

## : విద్యార్థులకు విజయం గురించి మార్గనిర్దేశం చేసిన డైరెక్టర్ విజయకుమార్ రెడ్డి




సంగారెడ్డి మేజర్ న్యూస్ : పట్టణంలోని సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో శుక్రవారం అచీవ్మెంట్ అవార్డ్స్ సర్మనీ రెండవ రోజు ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థుల్లో సత్ప్రవర్తన, సమయపాలన, నిష్ఠ, మరియు నిరంతర విద్యాభ్యాసాన్ని ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పాఠశాల డైరెక్టర్ ఈ. విజయకుమార్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ & ప్రిన్సిపాల్ శ్రీమతి ఈ. అరుణా రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ప్రదీప్ లక్కిశెట్టి పాల్గొన్నారు.డైరెక్టర్ విజయకుమార్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, "విజయం అనేది లక్ష్యం కాదు, అది ఒక ప్రయాణం. జీవితం అనేది గెలుపు-ఓటముల సమ్మేళనం. విద్యార్థులు నైతిక విలువలతో కూడిన విద్యను ఆచరించాలి" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, నాన్టీచింగ్ సిబ్బంది, తల్లిదండ్రుల సహకారాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు.2024%-%25 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఉత్తమ ప్రదర్శనలకుగాను ఫౌండేషన్ మరియు ప్రైమరీ స్థాయిలో ఉన్న విద్యార్థులకు అవార్డులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం సెయింట్ ఆంథోనీస్ విద్యా సంస్థల అధినేత శ్రీ ఈ. సొలోమోన్ రెడ్డి దివ్య ఆశీస్సులతో జరిగింది. ఈ వేడుకలో పాఠశాల యాజమాన్యం, ఫౌండేషన్ బ్లాక్ ఇంచార్జ్ శ్రీమతి ఉదయ దీప్తి, ప్రైమరీ ఇంచార్జ్ శ్రీమతి పద్మ, ప్రీ-ప్రైమరీ ఇంచార్జ్ శ్రీమతి కాంతవల్లి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# అనుమతులు లేకుండానే అక్రమ నిర్మాణాలు

## - అసైన్మెంట్ భూమిలోనుండి వెంచర్ కు ప్రధాన రహదారి - నిర్మాణాలు జరిగాక అనుమతులు - ఆర్ టీ ఐ ద్వారా నిజాలు వెలుగులోకి తెచ్చిన అధికారుల చర్యలు శూన్యం - మీడియాను ప్రభుత్వ అధికారులను కూడా అనుమతించరు

కొండాపూర్ మేజర్ న్యూస్: మండల పరిధిలోని ముని దేవుని పల్లి గ్రామ రెవెన్యూ సివారిలో సుమారు లైఫ్ స్టైల్ ప్రాజెక్ట్ పేరుతో 200 ఎకరాల వరకు భూమిని కొనుగోలు చేశారు. అందులో సుమారు 40 ఎకరాల వరకు వెంచర్ ఏర్పాటు చేశారు. ఇరిగేషన్ కాలువలను మూసివేసి రోడ్లు ఏర్పాటు చేసి ఆ భూమిలోకి ఎవరు రాకుండా బౌన్సర్లను ఏర్పాటు చేసుకొని చుట్టూ ప్రహరీ నిర్మించి లోపల భూమి ఉన్న రైతులను కూడా అనుమతించకుండా ఇబ్బందులకు గురి చేసిన సంఘటనలు రైతులపై అక్రమ కేసులు పెట్టిన సంఘటనలు గతంలో చాలానే జరిగాయి. వ్యవసాయ భూమిని ఇతర భూమిగా మార్చకుండానే లేఅవుట్ అనుమతులు తీసుకోకుండానే అక్రమ భవనాలు అతిథి గృహాలు నిర్మించారు. వెంచర్లోకి వెళ్లే ప్రధాన రహదారి 92 సర్వేనెంబర్ ప్రభుత్వ



అసైన్మెంట్ భూమి వెంచర్ లోపటికి వెళ్లడానికి అప్రోచ్ రోడ్డు లేకపోయినా అధికారులు అనుమతులు ఇచ్చారు. సర్వే నెంబర్ 95. 97. 99. 98 108 లో ఈ అక్రమ నిర్మాణాలు జరిగాయి. 95. 96. 97. 98. 99. 100. 101 . 103 .102. 104. 106. 107. 108. 123. 122. 125 సర్వే నంబర్లలో గల రైతులకు నోటీసులు ఇవ్వకుండానే సర్వే అధికారులు సర్వే నిర్వహించారు. 2017 నుండి ఇప్పటివరకు ఈ సర్వే నంబర్లలో నిర్మాణాలు జరుగుతున్నాయి. మీడియాను ప్రభుత్వ అధికారులను ఎవరిని కూడా ఈ వెంచర్లోకి అనుమతించరు.బాధిత రైతులు మండల జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదులు చేసిన ఇప్పటివరకు బాధిత రైతులకు ఎలాంటి న్యాయం జరగకపోవడం విడ్డూరం. లేఅవుట్ ఏర్పాటు చేసినప్పుడు అందులో





నిర్మాణాలు జరుగుతున్న ఎలాంటి పన్నులు గ్రామపంచాయతీకి చెల్లించలేదు. ఆర్టిఐ ఆక్ట్ ద్వారా జిపి లేఔట్. నా లా ప్రొసీడింగ్ కాపీలు. న్యూస్ పేపర్ క్లిప్పింగులు. అక్రమ నిర్మాణాల ఛాయాచిత్రాలు. నీటిపారుదల శాఖ పత్రం. అన్ని ఆధారాలతో సంబంధించిన అన్ని శాఖల అధికారులకు ఆధారాలతో ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని బాధిత రైతు పోసానిపల్లి కృష్ణారెడ్డి తెలిపారు. జిల్లా కలెక్టర్ స్పందించి జరుగుతున్న అక్రమాలపై పూర్తి విచారణ జరిపించి బాధిత రైతులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

# కిసాన్ సెల్ నేషనల్ కో ఆర్డినేటర్ గా నియమితులైన

## : చెరుకు శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: తెలంగాణ కిసాన్ సెల్ నేషనల్ కో -ఆర్డినేటర్ కన్వీనర్ గా నియమితులైన దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ని కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా బీఆర్ఎస్ నేత జన్మదిన వేడుకలు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ చైర్పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్, మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్ ఆధ్వర్యంలో 19వ వార్డు బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బరాడి శివ మరియు బిఆర్ఎస్ నేత ఆంజనేయులు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్, మరియు వైస్ చైర్మన్లు మాట్లాడుతూ యువత రాజకీయాల్లో రాణించాలని, నేటి యువత చేతిలోనే రేపటి దేశ భవిష్యత్తు ఉంటుందన్నారు. జన్మదినాని జరుపుకుంటున్న బరాడి శివ మాట్లాడుతూ నా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, పృధ్వీరాజ్, తులసి, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి సాధించాలి

## : మాజీ జడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:యువత స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి సాధించాలని మాజీ జెడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని కేబీఆర్ కాలనీకి చెందిన యువకుడు ఏర్పాటుచేసిన నూతన స్టేషనరీ షాపును మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువత స్వచ్ఛందంగా ఉపాధి అవకాశాలను కల్పించుకోవడం అభినందనీయమన్నారు. వ్యాపార రంగంలో ఆర్థికాభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తూ యువకుడిని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిర్వాహకులు నాయకులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బీరప్ప యాదవ్, స్థానికులు సాయిరెడ్డి, అనీష్ షాపు యజమాన్యం, తదితరులు పాల్గొన్నారు.

# కూర్చున్న స్థితిలో మహిళ మృతి



దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: ఫిర్యాదు దారు మృతురాలి కొడుకు కుక్కడగల సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హబ్సిపూర్ గ్రామంలో కుక్కడ గల భాగ్యమ్మ భర్త కీర్తీ శేషులు రమేష్ వయసు 42 సంవత్సరాలు కూలి పని చేస్తూ జీవిస్తుంది. ఆమెతోపాటు తమ్ముడు అయినా పరమేశ్వర్ హబ్సిపూర్ లో పని చేసుకుంటూ అప్పుడప్పుడు అక్క వాళ్ళ ఇంటికి వెళ్తుంటాడు నిన్న రాత్రి ఎనిమిదిన్నర గంటల ప్రాంతంలో పరమేశ్వర్ వారి అక్క భాగ్యముతో మాట్లాడి అన్నం తిని పడుకో అని చెప్పి వెళ్ళిపోతాడు తిరిగి ఉదయం పరమేశ్వర వచ్చి చూసేసరికి ప్లేట్లో అన్నం తింటూ కూర్చున్న స్థితిలో మరణించి ఉంది ఇరుగుపొరుగు వాళ్లకి పిలిచి పోలీసులకు సమాచారం ఇచ్చి ఇట్టి విషయంపై విచారన చేయమని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# పాలిటెక్నిక్ కోర్సులకు పాలిసెట్ - ఎస్ ఎస్ సి విద్యార్థులకు సదవకాశం

**- ఇంజనీరింగ్, వ్యవసాయ, పశువైద్య, ఉద్యానవన పాలిటెక్నిక్ కోర్సులకు ఉమ్మడి పరీక్ష - మే 13 న టీజీ పాలిసెట్ పరీక్ష**

మేజర్ న్యూస్,నంగునూరు: పదో తరగతి పరీక్షలు ముగిశాయి. తాము ఏయే కళాశాలలో చేరాలి. ఏయే కోర్సులు చేయాలనే విషయంపై విద్యార్థుల్లో అయోమయం నెలకొని ఉంటుంది. శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించేందుకు డిప్లొమా కోర్సులు ఓ వరం. పాలిసెట్ రాసి ర్యాంకు సాధిస్తే తక్కువ ఖర్చుతో సాంకేతిక నైపుణ్యాలను పొందవచ్చు. నాలుగేళ్లలో ఉద్యోగ అవకాశాలకు బాటలు వేసుకోవచ్చు. డిప్లొమా కోర్సు చదివిన అనంతరం నేరుగా ఇంజినీరింగ్ కోర్సు బీ టెక్ ద్వితీయ సంవత్సరంలో ప్రవేశం పొంది చదువుకునేందుకు అవకాశాలు ఉంటాయి. పదో తరగతి విద్యార్థులు ఇప్పటినుంచే తమ లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకెళ్తే సత్ఫలితాలు సాధించవచ్చు పదో తరగతి తర్వాత ఇంజనీరింగ్, టెక్నికల్ కోర్సుల్లో చేరి సత్వర ఉపాధి పొందేందుకు పాలిటెక్నిక్ డిప్లొమా చక్కటి మార్గం. ఆయా డిప్లొమా కోర్సులు పూర్తయ్యాక సంబంధిత రంగాల్లో ఉపాధి అవకాశాలు సొంతం చేసుకోవచ్చు. అంతేకాకుండా ఈసెట్ ద్వారా నేరుగా బీటెక్ రెండో సంవత్సరంలో ప్రవేశమూ పొందొచ్చు. దీంతో పదో తరగతి తర్వాత ఎక్కువ మంది పాలిటెక్నిక్ కోర్సులను ఎంచుకుంటారు. తాజాగా తెలంగాణలో పాలిటెక్నిక్ ఉమ్మడి ప్రవేశ పరీక్ష టీజీ పాలిసెట్-2025 (పాలిటెక్నిక్స్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్) నోటిఫికేషన్ విడుదలైంది. ఈ నేపథ్యంలో.. టీజీ పాలిసెట్ వివరాలు, పరీక్ష విధానం, డిప్లొమా కోర్సులు, ఉన్నత విద్య, ఉద్యోగావకాశాలపై ప్రత్యేక కథనం..

**పాలిటెక్నిక్ తో ఉజ్వల భవిత...** తాజాగా 2025 విద్యా సంవత్సరానికి సంబందించి తెలంగాణ రాష్ట్రంలోని పాలిటెక్నిక్ లలో డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి పాలిసెట్ నోటిఫికేషన్ విడుదలైంది. పాలిసెట్ లో వచ్చే ర్యాంకు ఆధారంగా మూడేళ్లు, రెండేళ్ల వ్యవధిలోని వివిధ డిప్లొమా కోర్సుల్లో చేరవచ్చు. ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సులు ఇంజనీరింగ్, టెక్నికల్ విభాగాల్లో ఆయా బ్రాంచ్ లలో మూడేళ్ల డిప్లొమా కోర్సులు అందుబాటులో ఉన్నాయి. పాలిసెట్ లో ర్యాంక్ ఆధారంగా వీటిలో ప్రవేశం కల్పిస్తారు. ఈ కోర్సుల్లో సివిల్, ఆర్కిటెక్చరల్ అసిస్టెన్స్ షిప్, మెకానికల్, ఆటోమొబైల్, ఈఈఈ, ఈసీఈ. ఈఐఈ, సీఎస్ఈ, మైనింగ్, కమర్షియల్ అండ్ కంప్యూటర్ ప్రాక్టీస్, హోమ్ సైన్స్, మెటలర్జికల్, కెమికల్, ప్రింటింగ్, ప్యాకేజింగ్, ఏఐ-ఎంఎల్, క్లౌడ్ కంప్యూటింగ్ అండ్ బిగ్ డేటా, సైబర్ ఫిజికల్ సిస్టమ్స్ అండ్ సెక్యూరిటీ, ఎంబెడెడ్ సిస్టమ్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ వీడియో ఇంజనీరింగ్, బయోమెడికల్ ఇంజనీరింగ్, లెదర్ అండ్ ఫ్యాషన్ టెక్నాలజీ, లెదర్ అండ్ ఫుట్వేర్ టెక్నాలజీ, టెక్స్టైల్ టెక్నాలజీలలో డిప్లొమా కోర్సులు ఉన్నాయి.

**వ్యవసాయ డిప్లొమా..** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో అగ్రికల్చర్ డిప్లొమా, ఆర్గానిక్ అగ్రికల్చర్ డిప్లొమాల్లో రెండేళ్ల వ్యవధి కోర్సులతో పాటు, డిప్లొమా ఇన్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ మూడేళ్ల వ్యవధి కోర్సులో పాలిసెట్ ఆధారంగా ప్రవేశం కల్పిస్తారు.

**పశువైద్య డిప్లొమా...** పీవీ నరసింహారావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ పరిధిలోని రెండేళ్ల ఎనిమల్ హజ్బెండరీ పాలిటెక్నిక్ కోర్సులో పాలిసెట్ ర్యాంకు ఆధారంగానే ప్రవేశాలు కల్పిస్తారు

**ఉద్యానవన డిప్లొమా...** కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని రెండేళ్ల డిప్లొమా ఇన్ హార్టికల్చర్ కోర్సుల్లో సీట్ల భర్తీకి కూడా పాలిసెట్ ర్యాంకునే పరిగణనలోకి తీసుకుంటారు.

విద్యార్హతలు: పదో తరగతి ఉత్తీర్ణులవ్వాలి. 2025లో పదో తర గతి పరీక్షలు రాస్తున్న వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

**వయోపరిమితి:** వ్యవసాయ(అగ్రికల్చర్), ఉద్యానవన(హార్టి కల్చర్), పశు వైద్య(వెటర్నరీ) డిప్లొమా కోర్సులకు అభ్యర్థుల వయసు 2025, డిసెంబర్ 31 నాటికి 15-22 ఏళ్ల మధ్య ఉండాలి.

**150 మార్కులకు పరీక్ష:** తెలంగాణ పాలిసెట్ ను నాలుగు విభాగాల్లో నిర్వహిస్తారు. గణితం(60 ప్రశ్నలకు 60 మార్కులు), భౌతిక శాస్త్రం(30 ప్రశ్నలకు 30 మార్కులు), రసాయన శాస్త్రం(30 ప్రశ్నలకు 30 మార్కులు), జీవశాస్త్రం(30 ప్రశ్నలకు 30 మార్కులు) నుంచి ప్రశ్నలు వస్తాయి. అన్ని బహుళైచ్ఛిక సమాధాన ప్రశ్నలు ఉంటాయి. ఆయన సమాధానాన్ని గుర్తించాలి. మొత్తం 150 ప్రశ్నలకు(150 మార్కులు) రెండున్నర గంటల వ్యవధిలో పరీక్ష జరుగుతుంది. ఈ పరీక్షను పెన్-పేపర్ విధానంలో నిర్వహిస్తారు.

**వీటికి బయాలజీ తప్పనిసరి...**వ్యవసాయ అనుబంధ కోర్సులైన వ్యవసాయ డిప్లొమా, పశువైద్య డిప్లొమా, ఉద్యానవన డిప్లొమా కోర్సుల్లో చేరాలనుకునే వారికి బయాలజీ విభాగంలో అదనంగా పరీక్ష ఉంటుంది. బయాలజీ విభాగంలో పరీక్ష రాయకపోతే వ్యవసాయ అనుబంధ కోర్సుల్లో ప్రవేశానికి అనుమతి ఉండదు. వేరు వేరుగా ర్యాంకులు..ఫలితాల ప్రకటనలో ఎంపీసీ ర్యాంకు, ఎంబైపీసీ ర్యాంకులు రెండింటిని వేర్వేరుగా ప్రకటిస్తారు.ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశానికి పరీక్ష రాసిన వారికి ఎంపీసీ ర్యాంకులను, ఇంజనీరింగ్, వ్యవసాయ అనుబంధ కోర్సుల అభ్యర్థులకు ఎంబైపీసీ ర్యాంకులను కేటాయిస్తారు.

**ఫీజు వివరాలు:** ఎస్సీ, ఎస్టీలకు : రూ.250లు , బీసీ, జనరల్ కేటగిరీకి : రూ.500లు



**దరఖాస్తు విధానం:** ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి. ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా ఆన్లైన్ దరఖాస్తుకు చివరి తేదీ 2025 ఏప్రిల్ 19.

రూ.100ల ఆలస్య రుసుంతో ఏప్రిల్ 21 వరకు, రూ.300ల ఆలస్య రుసుంతో ఏప్రిల్ 23 వరకు గడువు ఉంది. టీజీ పాలిసెట్ పరీక్ష 2025 మే 13వ తేదీన నిర్వహిస్తారు.

పూర్తి వివరాలకు వెబ్సైట్: www.sbtet.telangana.govt.in ఉపాధి అవకాశాలు.

ఇంజినీరింగ్, రోడ్లు భవనాలు, ఎయిర్లైన్స్, మెట్రో, రవాణాశాఖ, ఆర్టీసీ, ట్రాన్స్ కో, జెన్ కో, డిస్కం, బీహెచ్ఈఎల్, ఎన్టీపీసీ, ఆర్మీ, నేవీ, సింగరేణి, కార్పొరేట్ సంస్థలతోపాటు సాఫ్ట్వేర్ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు ఉంటాయి. పరిశ్రమల్లో సూపర్వైజర్ స్థాయిలో నెలకు రూ.20 వేల వరకు వేతనంతో కొలువులు.

**ఉన్నత విద్య అవకాశాలు...** ఈ-సెట్ ర్యాంకు ఆధారంగా నేరుగా బీటెక్ ద్వితీయ సంవత్సరంలో ప్రవేశం.

పాలిసెట్ లో మంచి ర్యాంకు సాదించడానికి అభ్యర్థులు నాలుగు విభాగాల్లోని కీలకాంశాలపై దృష్టి సారించాలి.

**గణితం:** పదో తరగతి పాఠ్య పుస్తకాల్లోని ప్రతి అధ్యాయాన్ని చదివి, వాటికి సంబంధించిన సమస్యలను సాధన చేయాలి. సంఖ్యా వ్యవస్థ, బీజగణితం, నిరూపక జ్యామితి, రేఖా గణితం, క్షేత్రమితి, త్రికోణమితి, సంభావ్యత, సాంఖ్యకశాస్త్రంపై పట్టు సాధించాలి. పాఠ్య పుస్తకంలోని ప్రతి అధ్యాయం చివరన ఇచ్చే సమస్యలను ప్రాక్టీస్ చేయాలి. గ్రాఫ్, నిర్మాణాత్మక సమస్యలకు సమాధానాలు కనుగొనేందుకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలి. వాస్తవ సంఖ్యలు, సమితులు, బహుపదులు, రెండు చర రాశులలోని రేఖీయ సమీకరణాల జత ఆధ్యాయాలలో గ్రాఫ్ ఆధారిత సమస్యలు, సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం, త్రికోణమితి, క్షేత్రమితిలోని ముఖ్యమైన సమస్యలపై పట్టు సాధించాలి. ముఖ్యమైన నిర్వచనాలు, సూత్రాలను నోట్స్ రూపంలో రాసుకుంటే రివిజన్ సమయంలో ఉపయుక్తంగా ఉంటుంది.

**రసాయన శాస్త్రం:** ఆమ్లాలు, క్షారాలు, లవణాలు, పరమాణు నిర్మాణం. పి-బ్లాక్ ఎలిమెంట్స్, పీరియాడిక్ టేబుల్(మూలకాల ఆవర్తన పట్టిక), మూలకాల వర్గీకరణ, అయోనైజేషన్ ఎనర్జీ, ఎలక్ట్రోనెగెటివిటీ, మెటాలిక్, నాన్-మెటాలిక్ ప్రాపర్టీస్, కెమికల్ బాండింగ్, ప్రిన్సిపుల్స్ ఆఫ్ మెటలర్జీ, కార్బన్ కాంపౌండ్స్ తదితర ముఖ్యమైన యూనిట్లలోని అన్ని అంశాలను చదవాలి.

**భౌతిక శాస్త్రం:** ఈ సబ్జెక్టుకు సంబంధించి కాంతి పరావర్తనం, కాంతి వక్రీభవనం, విద్యుత్ ప్రవాహం, రసాయన బంధం, పరమాణు నిర్మాణం, కర్బన సమ్మేళనాలపై దృష్టి పెట్టాలి. అదే విధంగా మూలకాల ధర్మాలు-వర్గీకరణ, రసాయన సమీకరణాలను బాగా ప్రాక్టీస్ చేయాలి.

**జీవశాస్త్రం:** ఈ సబ్జెక్ట్ లో మంచి మార్కుల కోసం అన్వయ దృక్పథం పెంచుకోవాలి. పదో తరగతి అధ్యాయాల్లోని ప్రయోగ నిర్వహణ ప్రక్రియపై అవగాహన పెంచుకోవాలి. ఆయా అధ్యాయాలలో పేర్కొన్న అభ్యాసాలకు సంబంధించి విశ్లేషణ, కారణాలు, పోలికలు, భేదాలు తెలుసుకుంటూ చదవాలి.

**టీఎస్ పాలిసెట్ ముఖ్యాంశాలు :** మూడేళ్ల ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి పాలిసెట్ నిర్వహణ.

వ్యవసాయ, అనుబంధ డిప్లొమాలకు కూడా పాలిసెట్ ర్యాంకే ప్రామాణికం.

**పరీక్ష వివరాలు :** తెలంగాణ రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ ఇప్పటికే పాలీసెట్-2025 ప్రకటన విడుదల చేసింది. ఏప్రి ల్ 19 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది.

**డిప్లొమా కోర్సులకు మంచి డిమాండ్**

- అలుగోజు గోవర్ధన్, ప్రధానాచార్యుడు, ప్రభుత్వ పాలిటెక్నిక్, రాజగోపాలపేట పాలిటెక్నిక్ కోర్సులకు డిమాండ్ ఉంది. కోర్సులు పూర్తి చేస్తే మంచి ఉద్యో గాలు సాధించవచ్చు. పదో తరగతి పూర్తయిన వెంటనే అదే సిలబస్ కష్టపడి చదివితే సులభంగా పాలిటెక్నిక్ లో సీటు పొందడానికి అవకాశం ఉంటుంది. ఉన్నత చదువులకు అవకాశం లేని యువత డిప్లొమా పూర్తి చేసి ఏదైనా ఉద్యోగం చేయడానికి మార్గాలు ఉంటాయి. ఉద్యోగం చేస్తూనే ఇంజినీరింగ్ కోర్సునూ పూర్తి చేయవచ్చు.

## జంగాపల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ : కాంగ్రెస్ పార్టీ నాయకులు



దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: అక్బర్ పేట భూంపల్లి మండలం జంగాపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్న బియ్యం పంపిణీని ప్రారంభించారు. దేశంలో ఎక్కడ లేనివిధంగా సీఎం రేవంత్ రెడ్డి పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని జంగాపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు భూపాల్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలను అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి పేదవాడు సన్న బియ్యంతో అన్నం తినాలని రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చాకలి భూమయ్య ఏల్పుల నర్సింలు పోలీస్ స్వామి గ్రామస్తులు రాములు శ్రీనివాస్ రెడ్డి భూపాల్ రెడ్డి స్వామి నర్యాగుల రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను చెల్లించి దుబ్బాక అభివృధికి సహకరించగలరు : మున్సిపల్ కమిషనర్ మట్ట శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025- 26 ఆర్థిక సంవత్సరం యొక్క ఆస్తి పన్ను చెల్లింపుదారులకు ఎర్లీ బర్డ్ ఇన్సెంటివ్ ద్వారా ఆస్తి పన్ను లో 5% రాయితీ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని దుబ్బాక మున్సిపల్ కమిషనర్ మట్ట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రజలందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకొని ఆస్తిపన్నులు మునిసిపల్ ఆఫీస్ లో గాని ఆన్లైన్ ద్వారా గాని లేదా మీ వద్దకు వచ్చే బిల్ కలెక్టర్ కి చెల్లించి రశీదు పొందగలరు. ఈ అవకాశం 30.04.2025 వరకు ఉంటుందని తెలిపారు.

## దేశం గర్వించే విధంగా సేవలంధించాలి : దుబ్బాక సీఐ శ్రీనివాస్



దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: ఇండియన్ ఆర్మీకి దేశం గర్వించ దగ్గ సేవలందించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సీఐ శ్రీనివాస్ సూచించారు. దుబ్బాక మున్సిపల్ పరిధిలోని చెల్లాపూర్కు చెందిన సాయి వర్ధన్ దుంపలపల్లికి చెందిన రాకేష్ దుబ్బాకకు చెందిన గౌతమ్ ఇండియన్ ఆర్మీకి ఎంపికవడంతో గురువారం సీఐ కార్యాలయంలో ఆయన వారికి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక నుండి ముగ్గురు యువకులు ఆర్మీకి ఎంపిక కావడం అభినందనీయమన్నారు. యువత మాదక ద్రవ్యాలు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా తల్లిదండ్రుల కళలను నెరవేర్చాలన్నారు. ప్రతి యువకుడు దేశ భక్తిని కలిగి ఉండాలని కోరారు.

## శేష జీవితాన్ని ఆనందంగా గడపాలి : పోలీస్ కమిషనర్. అనురాధ

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: జిల్లాలో సుదీర్ఘంగా విధులు నిర్వహిస్తూ శుక్రవారం రోజున పదవీ విరమణ పొందిన హోంగార్డ్ మహమ్మద్ అబ్దుల్ రసూల్ ను పోలీస్ కమిషనర్ అనురాధ ,ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్ అభినందించి సన్మాన పత్రం మెమొంటో అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్లో హోంగార్డుగా సుదీర్ఘంగా అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినాడని శుభాకాంక్షలు తెలియజేస్తు రిటైర్డ్ మెంట్ బెనిఫిట్ పత్రాలు అందచేశారు. సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సిబ్బంది సేవను మరువమని, పేర్కొన్నారు. ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు. అత్యవసరం అయినప్పుడు రిటైర్డ్ అయిన హోంగార్డ్స్ సేవలు వినియోగించుకుంటారని తెలిపారు. ఈ



కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ధరణి కుమార్, ఆర్ఎస్ఐ బాలకృష్ణ, రసూల్ కుటుంబ సభ్యులు, మరియు సహచర హోంగార్డ్స్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్. మను చౌదరి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లాలో గల వరిధాన్య కోనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా అన్ని సౌకర్యాలు అందించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి ఆదేశించారు. శు క్రవారం రోజున జిల్లా పరిధిలోని కోహెడ మండలంలోని బస్వాపూర్ గ్రామంలో గల వరిధాన్య కోనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఐకెపి సెంటర్ లలోనే వరిధాన్యం కోనుగోలు అవసరమైన పాడి క్లీనర్లు, విద్యుత్ సౌకర్యం, గన్ని బ్యాగ్ లు టార్పాలిన్ కవర్లు మరియు సంచులు ధాన్యం తో నింపి కుట్టడానికి సూతిల్ దారాలు సెంటర్లో తప్పనిసరిగా ఉంచాలని సెంటర్ ఇన్చార్జిలకు తెలిపారు. తేమశాతం రాగానే వేగంగా లోడ్ చేసేవిధంగా చర్యలు, అకాల వర్షాలు సంభవిస్తే ధాన్యం తడవకుండా టార్పాలిన్ కవర్లు తప్పనిసరిగా ఉంచేలా సెంటర్ ఇంచార్జి లు చూసుకోవాలని వీధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులను హెచ్చరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సెంటర్లకి వచ్చి ధాన్యాన్ని అమ్ముకు నేలా ప్రతి ఒక్క అదికారి పనిచేయ్యాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట డిఆర్డిఎ పిడి జయదేవ్ ఆర్యా, ఆర్డీవో రామ్మూర్తి, సివిల్ సప్లై డిఎం ప్రవీణ్, తహసిల్దార్ సురేఖ, ప్రజాప్రతినిధులు, సెంటర్ ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో సన్నా రకం బియ్యం పంపిణీ

## పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

నిజాంపేట్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల కేంద్రంలోనీ రేషన్ షాప్ లో తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ఇచ్చిన హామీలో భాగంగా ప్రతి ఒక్క పేదవానికి ఒక్కికరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం అందిస్తామని ఇచ్చిన మాట ప్రకారం సన్న బియ్యాన్ని పౌరసరఫరాల శాఖ ద్వారా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని శుక్రవారం ప్రారంభించిన ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముందుగా రిబ్బన్ కటింగ్ చేసి సన్న బియ్యం పథకన్నీ ప్రారంభించారు అలాగే నిజాంపేట్ మండల కేంద్రంలో మైనార్టీ స్మశాన వాటిక దగ్గర హై మ్యాక్స్ లైట్ ను ఎమ్మెల్యే సంజీవరెడ్డి ప్రారంభించారు అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రతి పేదవాడికి కడుపునిండా నాణ్యమైన సన్నబియ్యాన్ని పెట్టడమే కాంగ్రెస్ పార్టీ ముఖ్య ఉద్దేశం, కాంగ్రెస్ పార్టీ గెలిచిన మొదటి సంవత్సరం కాలంలోనే ప్రతి గ్రామానికి మరియు తండాలకు సిసి రోడ్లు మరియు డ్రైనేజీ మురికి కాలువను మంజూరు చేయడం జరిగింది అని, అలాగే ఎండాకాలం వస్తున్న సందర్భంగా నీటి సమస్య రావొద్దని ముందుగానే అధికారులతో సమావేశం నిర్వహించి ఎక్కడ అయితే నీటి సమస్య ఉంటుందో అది గుర్తించి సమస్యను అప్పటికప్పుడు పరిష్కారమయ్యే విధంగా కృషి చేయాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు, గత ప్రభుత్వం నిర్లక్ష్యం వలన 10 సంవత్సరాల నుండి ఏ ఒక్కరికి కూడా రేషన్ కార్డులు ఇవ్వలేదని రేషన్ కార్డు వస్తాధో రాదొ ఎదురు చూసి చూసి వాళ్ళకి గత ప్రభుత్వం మీద రేషన్ కార్డులు ఇవ్వదని నమ్మకం పోయింది



కానీ మా ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తున్నామని తెలిసిన పేద ప్రజలకు వారి మొహాలలో చిరునవ్వులను నింపింది కాంగ్రెస్సే అని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట ఆర్డీవో అశోక్ చక్రవర్తి ఎమ్మార్వో నాగజ్యోతి నాయకులు రమేష్ చౌహాన్, మండల పార్టీ అధ్యక్షులు శంకర్ గౌడ్ మాజీ ఎంపిటిసి లింగారెడ్డి రాధా కిషన్ సెట్ రఘుపతి రెడ్డి మాజీ సర్పంచ్ జింకల వెంకటేశం, గౌలి రాములు సెట్ శంకర్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ నారాయణ రెడ్డి పండుగ కిష్టయ్య వారీష్, హమీద్ ఖాన్ ఇస్మాయిల్, వహబ్, నహీం, రహమద్, రవి పిఎసిఎస్ వైస్ చైర్మన్, షాదుల్, మహిళలు గ్రామ ప్రజలు కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

### పేటలో సన్న బియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి
### - రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో పెద్ద శంకరంపేటలోని 3వ రేషన్ దుకాణంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి చేతుల మీదుగా శుక్రవారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టారు.. ఈ సందర్భంగా ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యాన్ని అందించడం జరుగుతుందన్నారు.. రైతులకు ఎల్లప్పుడూ నిరంతరం కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.. సన్నబడ్లు పండించిన రైతులకు ప్రభుత్వం 500 రూపాయలు బోనస్ చెల్లించడం జరిగిందన్నారు.. ప్రస్తుతం రైతులు సన్న వడ్లు పండించడానికి మొగ్గుచూపుతున్నారు అన్నారు.. గత బి.ఆర్.ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో రైతులను అన్ని విధాలుగా మోసం చేయడం జరిగిందన్నారు.. మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం మార్చిందన్నారు.. పెద్ద శంకరంపేటలో తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నట్లు



పేర్కొన్నారు.. పేటలోని అన్ని వార్డులలో గ్రామాలలో వేసవికాలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు.. నిరుద్యోగులు యువకుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం యువ వికాస్ పథకాన్ని ప్రవేశపెట్టిందని యువకులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో విట్టల్ రెడ్డి.. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయిని మధుసూదన్.. నాయకులు నారా గౌడ్.. ఆర్ ఎన్ సంతోష్ కుమార్. అలుగుల సత్యనారాయణ.. సుభాష్ గౌడ్. . విగ్రాం రాజన్ గౌడ్.. దాశ సంగమేశ్వర్.. కుంట్ల శ్రీనివాస్.. పందరి. ఆకుల శ్రీనివాస్ అధిక సంఖ్యలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు
### - ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి నియోజకవర్గంలోని సంగారెడ్డి, సదాశివపేట పట్టణాలు మరియు పరిసర గ్రామాల్లో గత కొన్ని రోజులుగా తాగునీటి సమస్య తీవ్రంగా మారింది. పట్టణంలోని పలు వార్డులకు తాగునీరు అందించడంలో మున్సిపల్ అధికారులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు అని అన్నారు. మిషన్ భగీరథ పైప్లైన్ లీకేజీ కారణంగా నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడిందని అధికారులు స్పష్టం చేశారు. ఈ విషయం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ దృష్టికి తీసుకురాగానే ఆయన తక్షణం స్పందించి సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా చర్చించారు. నీటి సమస్యను పరిష్కరించేందుకు అత్యవసర చర్యలు తీసుకోవాలని, ప్రజలకు అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశాలు ఇచ్చారు. తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వేసవి నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సుదూర గ్రామాలు, తండాల్లో తాగునీటి కొరత తలెత్తకుండా వాటర్ ట్యాంకర్లు ఏర్పాటు చేసి నీటి సరఫరా చేయాలని ఆదేశించారు. లీకేజీ సమస్యను వెంటనే పరిష్కరించి మున్సిపల్ పరిధిలోని అన్ని ప్రాంతాలకు నిరంతర నీటి సరఫరా జరిగేలా చూడాలని సూచించారు. ప్రజల నీటి అవసరాలను తీర్చేందుకు నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ హామీ ఇచ్చారు.

## మాజీ సర్పంచ్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : గురువారం సాయంత్రం శంకరంపేట్ పట్టణంలో రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు అయి కోమాలో ఉండి సంగారెడ్డి లోని బాలాజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శివాయపల్లి మాజీ సర్పంచ్ నరేష్ ను మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి పరామర్శించారు. వారితోపాటు మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ రమేష్, మాజీ కోఆప్షన్ యాదల్ల,విరోజిపల్లి మాజీ సర్పంచ్ రవీందర్, కిషన్ సేట్, మాజీ ఉప సర్పంచ్ అంజయ్య, నక్క సాయిలు, కుక్కల సాయిలు, ఆనంతి, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

### భారత రాజ్యాంగ పరిరక్షణ మన అందరి బాధ్యత



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు జై బాపు జై భీమ్ జై సంవిదాన్ నినాదంతో రెండవ రోజు చిన్న కిష్టాపూర్ రామచంద్రపురం ముద్దపూర్ గ్రామాల్లో ప్రతిజ్ఞ చేసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడువిరుపాక శ్రీనివాస్ రెడ్డి సుదర్శన్ మాట్లాడుతూ జై బాబు జై భీమ్ జై సంవిధాన్ అనే కార్యక్రమం ద్వారా భారత రాజ్యాంగం పరిరక్షణ కోసం రెండవ రోజు పాదయాత్ర నిర్వహించడం జరిగింది బిజెపి ప్రభుత్వం వ్యతిరేకంగా రిజర్వేషన్లు బడుగు బలహీన వర్గాల ప్రజలను చైతన్యవంతం చేస్తూ ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈకార్యక్రమంలో తూం శ్రీకాంత్ రెడ్డి డీలర్ యాదగిరి మాజీ ఎంపీటీసీలు ఇండ్ల కనకయ్య తూ మహేందర్ రాగం వెంకటేష్ చిన్న కిష్టాపూర్ సంతోష్ రెడ్డి రెడ్డమైన రవి భూపాల్ కోల ఉపేందర్ గొల్లపల్లి వెంకటరెడ్డి లక్ష్మణ్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ సమస్యలన్నీ పూర్తి చేస్తాం

## : రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్

- సమయ స్పూర్తి కలిగి ఉండాలి
- రైటింగ్ స్కిల్స్ ఉండాలి
- మాట్లాడే నైపుణ్యం కలిగి ఉండాలి
- విగ్రహాల నుండి స్పూర్తిని పొందాలి
- భవిష్యత్ జీవితానికి లక్ష్యాన్ని ఎన్నుకోవాలి
- జాతీయ,అంతర్జాతీయ అంశాలపై విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలి
- బదిలీలు ప్రమోషన్లు చేపట్టాం
- తల్లి దండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా చదువుకోవాలి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా పరిధిలోని హుస్నాబాద్ నియోజకవర్గంలో శుక్రవారం రోజున రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు.కోహెడ మండలం నాగ సముద్రాల మోడల్ స్కూల్ లో మహాత్మా గాంధీ విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు.అనంతరం విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి భోజనం చేశారు.జాతీయ స్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సమాజంలో బతకాలంటే మూడు అంశాల పై పట్టు ఉండాలన్నారు.స్పీకింగ్ స్కిల్స్ మాట్లాడే నైపుణ్యం ,రైటింగ్ స్కిల్స్ డ్రాఫ్ట్ బాగా రాయగలగాలి ,సమస్య వచ్చినప్పుడు ఎలా ఉండాలి అని సమయస్ఫూర్తి కలిగి ఉండాలన్నారు.అబ్దుల్ కలాం చెప్పినట్టు కలలు కని వాటిని నిజం చేసుకోవాలని అన్నారు.స్వాతంత్ర్య పోరాటంలో ప్రజాస్వామికంగా అహింసా పద్ధతిలో ఉద్యమాన్ని నడిపిన బాపూజీ మహాత్మా గాంధీ గారి విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం శుభ పరిణామ%శీ% అన్నారు.విగ్రహాల నుండి స్ఫూర్తి పొందాలి.. అది సన్మార్గంలో నడవడానికి ఉపయోగపడుతుందన్నారు.స్ఫూర్తి నీ భవిష్యత్ జీవితానికి లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు పోవాలనీ సూచించారు.గ్రామాల్లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేస్తున్నామనీ తెలిపారు. ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుందనీ అందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడు 32 మండలాలకు 29 మోడల్ స్కూల్స్ తేవడం జరిగిందన్నారు. మోడల్ స్కూల్ లో సమస్యలు అన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.వాటర్ ప్లాంటు ఏర్పాటు చేస్తామని తెలిపారు.గ్రామాల్లో ఏ సమస్య ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలని లేదంటే మంత్రి దృష్టికి తీసుకురావాలన్నారు. తల్లిదండ్రులు కష్టపడుతున్నారు వారి ఆకాంక్షలకు అనుగుణంగా కష్టపడి చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు.దేశంలో రాష్ట్రంలో పెద్ద పెద్ద వాళ్ళు అంత ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారేనని అన్నారు. టీచర్ల సమస్యలు పరిష్కారం చేశాం.. బదిలీలు ప్రమోషన్ల చేపట్టడం జరిగిందన్నారు.ప్రజాస్వామ్యం ,రాజ్యాంగం , స్వాతంత్ర్య చరిత్ర ,తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం , సైన్స్ ,సామాజిక స్పృహ ప్రతి దానిపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు.



విద్యార్థులకు ప్రతి రోజు జరుగుతున్న జాతీయ అంతర్జాతీయ అంశాల పై ప్రతి రోజు ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలన్నారు.స్కూల్ లో మధ్యాహ్న భోజనం పై ఎప్పటికప్పుడు పరిశీలించాలి.. నాణ్యమైన భోజనం అందించాలన్నారు. స్కూల్ లో కొత్త ఫ్యాన్స్ పెడుతు న్నామని,స్కూల్ గోడలకు పెయిం ట్స్ వేస్తున్నామని చెప్పారు. వాష్ రూం లో వాట ర్ ప్రాబ్లమ్స్ సాల్వ్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మను చౌదరి,మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్ రెడ్డి,గాంధీ జ్ఞాన్ ఫౌండేషన్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, ఆర్డీవో,ఎమ్మార్వో, ఎంపిడిఓ, ఎం ఈ ఓ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి కడుపు నింపడమే ప్రభుత్వ ధ్యేయం

- రహదారులపై ప్రతి 35-40 కిలో మీటర్ల దూరం లోపు ట్రామ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తాం
- రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాల్లో అంబులెన్స్ ఏర్పాటు చేస్తాం
- బాలికలు నైపుణ్య అభివృద్ధి చెంది,మహిళా సాధికారత సాధించాలి
- నర్సాపూర్ కు, ట్రామా సీ టి,స్కాన్ సెంటర్,ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను త్వరలో ప్రారంభిస్తాం

## : వైద్య ఆరోగ్య,కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజి మంత్రి దామోదర్ రాజనర్సింహ

నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేద ప్రజలకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ప్రజల నుంచి మంచి ఆదరణ వచ్చిందని పేదవాడి కడుపు నింపడమే ప్రభుత్వ ధ్యేయమని వైద్య ఆరోగ్య సంక్షేమ సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు నర్సాపూర్ పట్టణంలోని సాయి కృష్ణ గార్డెన్ శుక్రవారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి మంత్రి దామోదర రాజనర్సింహ ముఖ్యఅతిథిగా హాజరై కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్ధిదారులకు సన్నబియ్యం అందిస్తామని ఆయన అన్నారు రాష్ట్ర వైద్య ఆరోగ్యంలో నూతన పాలసీని తీసుకొస్తామని రహదారుల పై ప్రతి 35 నుంచి 40 కిలోమీటర్ల దూరం లోపు ట్రామా కేంద్రాలను నెలకొల్పుతామని రాష్ట్రంలో 7500 ట్రామా కేంద్రాలు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలలో అంబులెన్స్ ను ఏర్పాటు చేసే విధంగా ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నది మార్పును కోరుకుంటూ తెలంగాణ సమాజానికి జవాబిదారీ తనంతో సంక్షేమ పథకాలు అందించడం లక్ష్యంగా ముందుకు పోవాలన్నారు రాజకీయాల్లో గెలుపు ఓటములు తో పాటు క్యారెక్టర్ కూడా ముఖ్యమేనని ఆయన అన్నారు రాజకీయాల్లో ఉన్నప్పుడు విమర్శలు సహజమేనని మన క్యారెక్టర్ మాత్రం చివరి స్థాయిగా నిలిచిపోతుందన్నారు గెలుపు ఓటములు సహజం మన ప్రాంతం మన గ్రామం అభివృద్ధి పథంలో



నడవాలంటే అందరి సమన్వయంతో సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడం చాలా అవసరం అన్నారు బాలికలు నైపుణ్యం అభివృద్ధి చెంది మహిళా సాధికారత సాధించాలన్నారు మహిళ సాధికారతే ధ్యేయంగా బాలిక విద్యను ప్రోత్సహిస్తూ తెలంగాణలో ప్రతి ఆడబిడ్డ ఉన్నత చదువులు చదువుకొని స్వతహాగా బ్రతికే విధంగా బాలికలను తీర్చిదిద్దాలన్నారు రాబోయే రోజుల్లో ప్రతి ఒక్క విద్యార్థి విద్యావంతులు కావాలని ఆయన గుర్తు చేశారు అదేవిధంగా నర్సాపూర్ కు ట్రామా సిటీ స్కాన్ సెంటర్ ఇంటిగ్రేటెడ్ పాఠశాలను త్వరలో ప్రారంభిస్తామన్నారు అనంతరం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి పథకం నిరుపేద బిడ్డలకు అండగా ఉంటుందన్నారు అర్హులైన





ప్రతి ఒక్కరూ సన్నబియ్యం అందిస్తామని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అదనపు కలెక్టర్ నాగేష్ ఆర్డీవో మైపాల్ తాసిల్దార్ శ్రీనివాస్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ రాజిరెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ చైర్మన్లు వెంకటరామిరెడ్డి మాచునూరి రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతా రాముల కల్యాణానికి రండి

## మంత్రికి ఆహ్వాన పత్రిక అందజేసిన చిట్టిబాబు



ఆందోల్ మేజర్ న్యూస్ : ఈనెల ఆరవ తేదీన జరగబోయే శ్రీ సీతారాముల కల్యాణానికి రావాలని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కి శుక్రవారం స్థానిక హనుమాన్ ఆలయ పూజారి, మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు ఆహ్వాన పత్రికను అందజేశారు. పట్టణంలో ఆదివారం జరగనున్న శ్రీ సీతారాముల కళ్యాణోత్సవానికి హాజరుకావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్యాల మధు, రఘు లు ఉన్నారు.

# ఆర్టీసి కార్గో సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## : ఉమ్మడి జిల్లా కార్గో అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ ఇసాఖ్



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : ఆర్టీసీ అధ్వర్యంలో కొనసాగుతున్న కార్గో సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి జిల్లా కార్గో అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ ఇసాఖ్ అన్నారు. శుక్రవారం పెద్దశంకరంపేటలోని ఆర్టీసి బస్టాండ్లోని కార్గో సెంటర్ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు శ్రీరామనవమి సందర్భంగా స్వామి వారి తలంబ్రాలు, ముత్యాలను కార్గో ద్వారా ఇంటి వరకు అందిస్తున్నామని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని, ఉమ్మడి జిల్లాలో 20 కార్గో సెంటర్ల ద్వారా ప్రజలకు సేవలందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మార్కెటింగ్ ఎక్స్క్యూటీవ్ శివశంకర్, రీజినల్ కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనివాస్, పేట కార్గో సిబ్బంది వైద్యనాథ్. గ్రామస్థులు గుడి చంద్రశేఖరశర్మ తదితరులున్నారు.

# తాళ్లపల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్

**- సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో మిఠాయిలు పంచుకొని పండగ జరుపుకున్న ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు - పేద ప్రజల సంక్షేమం కోసం రేవంత్ అన్న సర్కార్ పనిచేస్తుంది - తెలిపిన దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్**



దుబ్బాక/ అక్బర్ పేట భూంపల్లిసూర్య మేజర్ న్యూస్: మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకట స్వామి గౌడ్. ఈ సందర్భంగా పాతూరి వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ తాళ్లపల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మిఠాయిలు పంచుకొని ఒక పండుగ వాతావరణంలో ప్రజల మధ్య జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.దేశంలో పేదలకు సన్నబియ్యం ఇస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు.రేషన్ షాప్ డీలర్లు వినియోగదారులకు ఎక్కువ సమయం కేటాయించి వారికి సహకరించాలని కోరారు. గతంలో కేసీఆర్ సర్కార్ సన్న వడ్లను పండించమని రైతులకు చెప్పి రైతులను ఆగం చేసిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తామని చెప్పి రైతుల చేత ఎప్పుడూ లేనంతగా సన్నారకం వడ్లను పండింప చేసి బోనస్ ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని తెలిపారు. మన ప్రాంతంలో పండించిన సన్న వడ్లను మన ప్రాంతంలోని పేద ప్రజలకు రేషన్ షాపుల ద్వారా ఉచితంగా సరఫరా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ పేద ప్రజల సంక్షేమం కొరకు అహర్నిశలు పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పాతూరి శ్రీనివాస్ గౌడ్ కూడావెల్లి డైరెక్టర్ వేల్పుల యాదగిరి ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెలుపుల బాలమల్లు పొట్టేల బాబు పాతూరి బాలా గౌడ్ పాతూరి దుబ్బాగౌడ్ పాతూరి మహేష్ గౌడ్ వెలుపుల నరసింహులు వేల్పుల దుర్గయ్య గోపరి రాజయ్య రేషన్ డీలర్ చింతల ధనమ్మ రాజగోపాల్ ప్రజలు పాల్గొన్నారు.

# మైనర్స్ సెక్స్ అసహజ లైంగిక వీడియో

## సోషల్ మీడియాలో ఫార్వర్డ్ చేసిన వ్యక్తిని అరెస్టు

**- జ్యుడీషియల్ రిమాండ్ చేసిన పోలీసులు : దుబ్బాక సి ఐ శ్రీనివాస్**



దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: సోషల్ మీడియా ను మంచికి ఉపయోగించుకోవాలని దాని వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయని దుబ్బాక సి ఐ శ్రీనివాస్ తెలిపారు.చేడుకు ఉపయోగించే వారిపై సోషల్ మీడియా లో పోస్టు చేసే వారిపై నిఘా ఉంచడం జరుగుతుందని అలాంటి వారిని గుర్తించి కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ సందర్భంగా దుబ్బాక సీఐ శ్రీనివాస్ మాట్లాడాతూ కేసు వివరాలు తెలిపారు. మిర్ దొడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీ నగర్ గ్రామానికి చెందిన పుట్ట అనిల్ తండ్రి రాజయ్య వయస్సు 22 సంవత్సరాలు గ్రామం లక్ష్మీ నగర్ మండలం మిరుదొడ్డి గత కొన్ని రోజుల క్రితం తన ఫోన్ ద్వారా మైనర్ సెక్స్ వీడియోలు చూస్తూ అసహజ లైంగిక వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేసినందున సైబర్ సెక్యూరిటీ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించి పై నిందితున్ని అదుపులోకి తీసుకొని విచారించిగా నేరం ఒప్పుకున్నందున అతని మొబైల్ ఫోన్ సిమ్ కార్డ్ డివిడి స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించడం జరిగిందని దుబ్బాక సీఐ శ్రీనివాస్ ఒక ఒకప్రకటనలో తెలిపారు.

# మసున్న మారాజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**- ప్రజా పంపిణీ వ్యవస్థలో విప్లవాత్మక మార్పు - పెద్దవాళ్ళు పేదవాళ్ళు అనే తేడా లేకుండా అందరికీ ఉచితంగా సన్న బియ్యం పంపిణీ - రేషన్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట - దేశంలోనే ఎక్కడా లేని విధంగా ప్రజా పంపిణీలో గొప్ప పథకానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి - సన్న బియ్యం పంపిణీ పథకానికి శ్రీకారం చుట్టిన : దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి**

దుబ్బాక/ అక్బర్ పేట భూంపల్లి సూర్యమేజర్ న్యూస్: మండల కేంద్రము తో పాటు మండల పరిధిలోని పోతారెడ్డిపేట అక్బర్ పేట గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మాకంగా ప్రవేశ పెట్టిన రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో పేదల ఆకలిని గుర్తించి ప్రతీ ఒక్కరి కడుపు నింపాలనే ఆలోచనతో మన ప్రజా ప్రభుత్వం మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. భరతదేశంలోనే ఏ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టని చారిత్రాత్మక పథకాన్ని ప్రవేశ పెట్టారని తెలిపారు. ఆనాడు 2రూపాయలకు కిలో బియ్యం ప్రవేశ పెట్టిన స్వర్గీయ ఎన్టీ రామారావు ఎలా గుర్తుండిపోయారో ఇప్పుడు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రవేశ పెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 1కోటి రేషన్ కార్డుల ద్వారా 3కోట్ల 10లక్షల మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 6కిలోల చొప్పున సన్న బియ్యం అందించడానికి 13వేల 500కోట్లు ఖర్చు అవుతుందని వివరించారు. ఇంత పెద్ద మొత్తం లో ఖర్చు చేసి రేషన్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టాలనే ఉద్దేశ్యంతో అందిస్తున్న సన్న బియ్యం ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మల్లికార్జున్ రెడ్డి దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్ జిల్లా నాయకులు సోలిపేట ప్రసాద్ రెడ్డి ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు మాజీ ఎంపిటిసి పాతూరి శ్రీనివాస గౌడ్ మాజీ సర్పంచ్ గుండా శంకర్ మహిళా అధ్యక్షురాలు కూతురు సుమలత కాంగ్రెస్ పార్టీ నాయకులు బాల్తే వెంకటేశం పరశురాములు వల్లెపు స్వామి రెడ్డి బాల్ నర్స్ కడవెరుగు రమేష్ బిక్షపతి రాజమల్లు సురేందర్ రెడ్డి వేల్పుల యాదగిరి ముదిరాజ్ నాయకులు కార్యకర్తలు మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రియుడి కోసం ముక్కు పచ్చలారని ముగ్గురు ప్రాణాలు మింగిన కర్కశ తల్లి

**-చివరకు ఇద్దరు కటకటాల్లోకి**



సంగారెడ్డి క్రైమ్ మేజర్ న్యూస్: వివాహేతర సంబంధానికి అడ్డు అవుతారనే అప్రకటిత కక్షతో పేగు తెంచుకొని కన్నబిడ్డలను చంపేసిన కల్మష తల్లి చివరకు శిక్షార్హుల జాబితాలోకి చేరింది. సంగారెడ్డి జిల్లా అమీన్పూర్లో వారం క్రితమే చోటుచేసుకున్న ఈ హృదయవిదారక సంఘటన కేసులో తాజాగా ముద్దాయిలుగా ఉన్న రజిత, ఆమె ప్రియుడు శివను పోలీసులు సంగారెడ్డి జైలుకు తరలించారు. అంతమాత్రానా ప్రేమ?రజితకు వివాహేతర సంబంధం ఉన్న శివ... 'నన్ను నీవు కోరుకుంటే, నీ పిల్లలను తొలగించు. లేకపోతే నీ భర్తపై నింద వేయి, జైలుకెళ్తాడు' అంటూ ఒత్తిడి తీసుకొచ్చినట్లు పోలీసులు గుర్తించారు. ప్రేమ పేరుతో మాయ మాటలతో రజితను వలలో వేసుకున్నాడు అందులో భాగంగా ఆమెను పిలుపు పెట్టినట్టే తన ముగ్గురు పిల్లలను అతి కిరాతకంగా హత్యచేసేలా చేశాడు.అంతే కాదు చేసిన ఘోరం భర్త పై నెట్టడానికి ప్లాన్ కూడా రజిత-శివలు కలిసి వేశారు. కానీ పోలీసులు క్లూస్ను ఆధారంగా, విచారణ చేపట్టి నిజాన్ని బయటపడేశారు. తీరా ఆ కథ అంతా బయటపడినప్పుడు రజిత కూడా చివరికి అంగీకరించింది ఈ క్రూరకావ్యం వెనుక ప్రియుడి ప్రేరణ ఉందని తెలిసింది ప్రస్తుతం ఆ ఇద్దరూ సంగారెడ్డి జైలులో జీవితం గడుపుతున్నారు.

**PUBLIC NOTICE**

The General Public is hereby informed that my client M/s.Wonder Home Finance Ltd Sangareddy Branch, Sangareddy Dist Rep. by its Branch Manager Sri.G. Durga Prasad is financing the Loan against property loan to Sri.Beggari mallesh S./o.Beggari Siddappa Occ: Business. H.No.2-144/3 dappur, nyaikal mandal, Medak. My client mortgaging the property all that An GF.(GF+F.F) Bearing M C No.3-34/A/1, Assessment No.1114111786 having constructed Plinth area Roof Covered RCC (F.F) 800 Sq.Fts total constructed plinth area (G.F)+F.F) 1600 sq feet open area Nill Toral area of Plot 800 sq feets or 88.88 sq yards or say 74.32 sq meters situated at Allipur village under Municipality Limits Zaheerabad Town and Mandal ,Sangareddy District T.S Registration District at Sangareddy Sub registration at Zaheerabad belonging to Sri. Beggari Mallesh S/o.Beggari sidhappa and bounded by North: House of of shiva reddy, South: House of Nagesh, East: Road, West: House of Usha Rani. If anybody is having any objections or claims or any manner right or title or interest over the above said Property may contact the under signed with relevant supporting documents within 7 days from the date of this notice, otherwise my client will proceed with mortgage of property in my clients favour and no objections or claims shall be entertained thereafter subsequent to execution of Mortgage in my client's favour.

**M.SUNIL KUMAR** Advocate
R/o.H.No.4-8-120, ManjeeraNagar, Sangareddy
Cell: 9440478838,8008949 072

# భద్రత శూన్యం – కంది చౌరస్తాలో రద్దీ పెరిగినా నిఘా నేత్రాల ఏర్పాట్లపై అప్రమత్తం కాని అధికారులు



కంది సూర్య మేజర్ న్యూస్: నిత్యం వేలాది వాహనాలు సంచరించే కంది చౌరస్తా, జిల్లా అత్యంత రద్దీగల హైవేలలో ఒకటిగా నిలుస్తోంది. ఈ ప్రాంతంలో ఉన్న అతిపెద్ద యూ టర్న్ వద్ద మాత్రం ప్రాథమిక భద్రతా మౌలిక సదుపాయాలైన సీసీ కెమెరాలు లేకపోవడం తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. నాలుగు దిక్కుల నుంచి వాహనాలు హటాత్తుగా రాకపోకలు సాగించే ఈ యూటర్న్ పాయింట్ ప్రమాదాలకు కారణమవుతుండటమే కాక, ఏదైనా దుర్ఘటన జరిగితే ఆధారాలు లభించకపోవడం బాధితులను ఇంకా మానసికంగా కలిచివేస్తోంది.ఇటీవల ఐదు రోజుల క్రితం అక్కడ జరిగిన ఒక రోడ్డు ప్రమాదం ఇందుకు నిదర్శనం. ప్రమాదంలో గాయపడిన వ్యక్తి కుటుంబ సభ్యులు సీసీ ఫుటేజ్ కోసం ఆ ప్రాంతానికి వెళ్లగా, అక్కడ ఒక్క సీసీ కెమెరా కూడా లేదన్న విషయాన్ని తెలుసుకుని ఆశ్చర్యానికి గురయ్యారు. "ఇంత పెద్ద హైవే యూటర్న్ వద్ద కనీస భద్రతా చర్యలు లేకపోవడం దురదృష్టకరం," అని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు."వాహనాల రద్దీ రోజురోజుకూ పెరుగుతోంది. చిన్న చిన్న అజాగ్రత్తలు కూడా ప్రాణాపాయాలను కలిగిస్తున్న ఈ సమయంలో, కనీసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం."స్థానికులు మరియు ప్రయాణికులు సమష్టిగా స్పందిస్తూ, జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి కంది చౌరస్తా యూటర్న్ వద్ద అన్ని దిక్కులలోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. కనీస భద్రతా ప్రమాణాలను పాటించడం ప్రభుత్వం మరియు పోలీసుల బాధ్యత అని వారు గుర్తు చేస్తున్నారు.



# సన్న బియ్యం,పల్లె దవఖానను ప్రారంభించిన ఎమ్మెల్యే రోహిత్ రావు





రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, శుక్రవారం జై బాపు,జై భీమ్, జైసంవిధాన్ అభియాన్ ర్యాలీ చేపట్టారు.రేషన్ షాపులో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించి లబ్ధిదారులకు సన్నబియ్యాన్ని అందించారు. అనంతరం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించబడ్డ పల్లె దవఖానను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలిచి 15 నెలల వ్యవధిలోనే బ్రహ్మాండమైన అభివృద్ధి సేవాసంక్షేమ కార్యక్రమాలు చేసుకొని ముందుకు వెళ్తున్నామన్నారు. పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో పురుగులు పట్టిన బియ్యాన్ని ప్రజలకు అందించారన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రజలకు సన్న బియ్యాన్ని అందించాలనే కృచనిత్యంతో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించామని ఇంట్లో ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యాన్ని అందిస్తామని తెలిపారు.విద్యార్థులకు మంచి విద్యను అందించాలని కృచనిశ్చయంతో రామాయంపేటలో 25 ఎకరాలలో 200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేట్ స్కూల్ ను తెచ్చుకున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 22 వేల కోట్లతో రుణమాఫీ,7 వేల కోట్లతో రైతు భరోసా అందించామన్నారు. మాటలలో కాదు చేతులలో చూపించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని రానున్న రోజుల్లో మెదక్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి బాటలో పయనించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, ఇన్చార్జ్ తహసిల్దార్ రమ్యశ్రీ, ఎంపీడీవో రాజిరెడ్డి, డాక్టర్ హరిప్రియ, తాజా మాజీ ఎంపీపీ సిద్ధ రాములు, పంజా మహేందర్,మాజీ సర్పంచ్ అమరసేనారెడ్డి,నసీరుద్దీన్ సత్యనారాయణరెడ్డి, కొమ్మట సత్యనారాయణ వెంకటేష్ గౌడ్, ముత్యాల మధుసూదన్ రెడ్డి మోహన్ రెడ్డి, మహేష్, రాజిరెడ్డి, లక్ష్మా గౌడ్, కాకి రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ లో ఆరోగ్య కేంద్రంలో డయాలసిస్ ప్రారంభించిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

- ప్రభుత్వ దవాఖానలు ప్రైవేటు దవాఖానల కంటే ధీటుగా ఉండాలి
- పేషెంట్లు డాక్టర్ల కస్టమర్లు
- తూప్రాన్ ఆరోగ్య కేంద్రంలో డయాలసిస్ కేంద్రం ప్రారంభోత్సవం
- రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదరం రాజనర్సింహ.

తూప్రాన్ మేజర్ న్యూస్ బీ తూప్రాన్ లోని ఆరోగ్య కేంద్రంలో డయాలసిస్ కేంద్రంన్ని మంత్రి దామోదర్ రాజనర్సింహ శుక్రవారం సంబంధిత జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం జిల్లా వైద్య అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ తూప్రాన్ లో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు వల్ల రోగులకు మంచి జరుగుతుందన్నారు. వైద్య వృత్తి చాలా పవిత్రమైనదన్నారు.ప్రభుత్వ ధవాఖనలు ప్రైవేటు ఆసుపత్రిలకంటే దీటుగా ఉండాలన్నారు. ఆసుపత్రి వాతావరణం పరిశుభ్రంగా ఉండాలని, పరిశుభ్రమైన వాతావరణంలో వైద్యం జరగాలన్నారు. ఈ సెక్షన్ ఆపరేషన్లు తగ్గించారని ఇంకా కూడా తగ్గాలని వైద్యులకు సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా రీజినల్ క్యాన్సర్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని దృష్టి సాధించమన్నారు. రోగులను డాక్టర్లు కస్టమర్లుగా ట్రీట్ చేయాలన్నారు. రోగులను ఏ సందర్భంలోనైనా ప్రైవేట్ ఆస్పత్రులకు పంపించవద్దని అధికారులకు సూచించారు. ఇంకేదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలని అధికారం ఆదేశించారు. తూఫ్రాన్ ఆసుపత్రిలో 05 డయాలసిస్ యూనిట్స్ నెలకొల్పినట్టు, 80 లక్షల రూపాయల వ్యయంతో నెలకొల్పడం జరిగిందని సిబ్బంది నియామక విషయంలో ముగ్గురు టెక్నీషియన్స్, స్టాఫ్ నర్స్, ఒక డేటా ఎంట్రీ ఆపరేటర్ తో ప్రతిరోజు 20 మందికి డయాలసిస్ సేవలు అందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, జిల్లా వైద్య



ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, డి సి హెచ్ ఓ శివ దయాల్, మెడికల్ సూపర్డెంట్ అమర్ సింగ్, నర్సాపూర్, తూప్రాన్, రామాయంపేట ఆసుపత్రి సూపరిండెంట్లు ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తోముకుంట నర్సారెడ్డి, గజ్వేల్ యువ నాయకురాలు అక్షిత రెడ్డి, రాష్ట్ర సర్పంచ్ ఫోరం తాజా మాజీ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మామిళ్ల జ్యోతి మాజీ వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ శరణ్య రెడ్డి, కూచారం లక్ష్మీ నరసింహ గౌడ్, మాజీ సర్పంచ్ భగవాన్ రెడ్డి ఇమాంపూర్ ఉప సర్పంచ్ సత్యనారాయణ గౌడ్, ఘనాపూర్ ఉప సర్పంచ్ ఆకుల రవి, నాగరాజుగౌడ్, నాగలపల్లి సత్యనారాయణ ముదిరాజ్, ఉమర్, తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆదర్శ్ రెడ్డిని ఘనంగా సన్మాన వివిధ కాలనీవాసులు

రామచంద్రపురం మేజర్ న్యూస్: పటాన్చెరు నియోజకవర్గం బి.అర్.ఎస్ రాష్ట్ర సీనియర్ యువ నాయకులు జనం మెచ్చిన నేత వెన్నవరం ఆదర్శ్ రెడ్డి పటాన్చెరు నియోజకవర్గం బి.ఆర్.ఏస్ పార్టీ కోఆర్డినేటర్ నియమించినందుకు పలువురు నియోజకవర్గ బి.ఆర్.ఏస్ నాయకులు,కాలనీ అసోసియేషన్ సభ్యులు,కార్యకర్తలు ఘనంగా సన్మానించారు.కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి గారు,సర్కిల్ మరియు డివిజన్ బి.అర్.ఎస్ నాయకులు,మహిళ సంఘాల నాయకురాలు, కాలనీ సొసైటీ సభ్యులు,బి.అర్.ఎస్ యువ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతి నగర్ డివిజన్ ను ఆదర్శ రెడ్డి దంపతులు ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నారని,అలాగే పటాన్చెరు నియోజకవర్గం ను అభివృధి దిశగా పయనం చేయాలని వారు కోరారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించడంతో పాటు అభివృద్ధికి మారుపేరుగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.ఇలాంటి మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ఉన్నత స్థాయికి ఎదగాలని





ఆకాంక్షించారు.కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు,తెరాస అనుబంధ అధ్యక్షులు,మహిళ సంఘాల నాయకులు,కాలనీ అధ్యక్షులు డైరెక్టర్లు,తెరాస కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అడవిపంది బైక్ ను ఢీ కొట్టిన ఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలు

మద్దూర్/మేజర్ న్యూస్: అడవి పంది బైక్ ను ఢీకొట్టడంతో ముగ్గురికి తీవ్ర గాయాలైన సంఘటన మద్దూరు మండలంలోని నర్సాయపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నర్సాయపల్లి గ్రామానికి చెందిన గుస్క రమేష్, బురాన్మియా తోటకు చెందిన తుమ్మ పవన్ కుమార్, తుమ్మ బాబు లు చేర్యాలలో తమ పనులు ముగించుకొని తిరిగి బైక్ పై ఇంటికి వెళ్తున్నారు. ఈ క్రమంలో రోడ్డుకు అడ్డంగా అడవి పంది దూసుకు వచ్చి బైకును ఢీకొట్టడంతో బైక్ పై నుంచి పడి ముగ్గురు గాయపడ్డారు. కుటుంబ సభ్యులు ముగ్గురికి చికిత్స నిమిత్తం సిద్దిపేట ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

## పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేసిన మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మహంకాళీ



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని రాయికోడ్ కేంద్ర పరిధిలోని జంమ్గి కే గ్రామానికి చెందిన పిరప్ప కూతురు,అల్లీడీ అల్లుడి నీ ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు .ఇలాంటి పెళ్లి రోజులు మరెన్నో జరుపుకోవాలని పిల్ల పాపలతో కలకలం చల్లగా నిండు నూరేళ్లు చల్లగా జీవించాలని దీవించారు.అనంతరం శాలువాతో సన్మానించారు. పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు ఈయొక్క కార్యక్రమంలో పలువురు బంధువులు కలిసి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ జీవించారు.

# తూప్రాన్ ప్రభుత్వ బాలుల గురుకుల పాఠశాలలో

## - నాణ్యమైన విద్య అందించాలని విద్య వ్యవస్థను బలవబతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం





తూప్రాన్ :మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన గుణాత్మక విద్య, సమపాళ్లలో మెనూ అందించి విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం లక్ష్యంగా ముందుకు పోతున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ అన్నారు. తూప్రాన్ టోల్గేట్ దగ్గర ఉన్న తెలంగాణ రెసిడెన్షియల్ సొసైటీ బాలుర పాఠశాలలో శుక్రవారం మంత్రి దామోదర్ రాజనర్సింహ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, సంబంధిత ప్రజాప్రతినిధులు, ప్రభుత్వాధికారులు విద్యార్థులతో కలిసి భోజనం చేసి మెనూ పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడుతూ విద్యాసామర్థ్యాలను, ప్రశ్నలతో జవాబులతో పరీక్షించి, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా, పాఠశాలల్లో వసతులు సరిగా ఉన్నాయా సంబంధిత విషయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల నుంచి సానుకూల సమాధానం రావడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. మంచిగా చదువుకుని వృద్ధిలోకి వచ్చి ఇటు చదువు చెప్పిన ఉపాధ్యాయులకు, తల్లితండ్రులు , సమాజం గర్వించే విధంగా ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ , ప్రిన్సిపల్ మురళి,ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు,